వ॥ ఈశ్వరుండును జగదర్థంబుగా వారి ప్రార్థనంబు మన్నించి కరతలంబున నక్కపాలంబు ధరియించి కపాలియను నామంబువహించెనని మరియును.

క॥ తోలుధరించిన కతము౯ జోలించిన నబ్బురంబు వృత్తాంతమదిలోఁ
జాలఁగఁ దొల్లి గజాసుర... సూరల గెలిచి యధికుండగుచు౯॥

వ॥ త్రిజగముపద్రవంబు గావించుటయు నింద్రాది బృందారక బృందంబులు విష్ణుపురస్సరంబుగా నకస్సరేశభూషణుని ఘటితాంజలి ప్రార్థించి తదుపప్లవం బెఱింగించుటయు నతండును గరుణాతరంగితాంతరంగుండై గజాసురునిపై బోడి వెడలి తత్పరాక్రమంబు చూపుటయు భక్తుండగు నతం డస్త్రంబులకుఁ బ్రత్యస్త్రంబులే యుడుఁ బోరి పోరి విగతవీర్యుండై ధరణిం బడియు నప్పుడు భక్తపరాధీనమానసుండగు నీశానుండు వానికి నంగలుకరిగి వత్సా! వరంబు వేఁడుమనుటయు నతండును వైరాగ్యవంతుండై.

చ॥ కలన సమస్త దేవతలఁ గన్నెదిరించెదు నంతలోన నే
గెలిచితి ముజ్జగంబులఁ బ్రకీర్తిఁ గనింగొని యేలితి నాఁడ బు
త్రులఁ గని నాఁడ వైభవము తోఁ దులఁదూఁగితి నీకటాక్షముం
గలుగు తపంబొనర్చి నినుఁ గట్టితి నెందుఁ గొఱంత నాకికన్॥

చ॥ పరమశివాహముక్తములు ప్రాణములోవగు నిల్వ యేనియున్
స్థిరములు వేసు వేడ నవి; దేవరకుం దయ పుట్టెనేని నా
శిరమును బూజనీయముగఁ జేయుము నా యజినంబుఁ దాల్పుమీ
వరుసగ నెప్డు నన్నుదరమందు వసింపఁగఁ జేయుమీశ్వరా॥

ఆ॥ అనుడు నట్ల కాకయని భూతనాథుండు
సోఁకి శిరము నటికి శూలమందుఁ
గ్రుచ్చి యెత్తి యొలిచి పచ్చితోలొక్కకగాఁ
గప్పుకొనియె నపుడు కరుణతోడ॥

వ॥ ఆగజాసురుని శిరంబె యిప్పుడు గణపతికి శిరంబై యుండెనని వెండియును.

మ॥ గళగర్తప్రతిపాటితాస్య వివరోద్గాంతోగ్రసిద్ధ్వాన ని
స్తులశబ్దీకృతరోదసీకుహరుఁ డస్తోకాగ్ని భీమగ్గదా
చలితప్రస్ఫుటహస్తుఁ డత్యధిక దుష్టభ్రూలతా గుండుజ్వల
జ్జ్వలనజ్వాల నిభాభ నేత్రముఖుఁడై నస్వాసుండుగ్రుఁడై
మెలఁగం గాంచి హరుండు వానినడఁచెన్ మృత్యుంజయాఖ్యాతుఁడై॥

చ॥ తొలుత మురాసురాత్మజుఁడు దోర్బలశాలి సుదాంతకుండు నాఁ
జెలఁగెడు రక్కసుం డొక్కఁడు చిన్నతనంబున దండ్రిఁ జక్రిచంపెనే
తలఁచి యటంచు మత్స్యహంత్రితోఁ గలహించి జయింపు మశక్తిమైఁ
గలుగ నిశంకరు న్నెఱిఁ గాఢతపం బొనరింపఁ బూనెఁ దాన్॥

వ॥ ఆవృత్తాంతం బంతయు విని యుమాకాంతుండు శరభ సంభూతంబౌ పాంచజన్య సుదర్శన నందక శార్ఙ్గ కౌమోదకీ ప్రముఖ దివ్యసాధనంబులు ధరియించి సమరసన్నాహ సన్నద్ధుండై సురగరుడోరగ యక్ష రాక్షస ప్రముఖ సకలసేనాపరివృతుండగుచు గరుడు నెక్కి వియద్గమనంబున మహాసురసమార పరిసరధరణీతలంబునకుం జనుదెంచి తరుగరికి ముకుం గ్రిందుమీఁదునుం గానక శంకరగతమానసుండై మానసికంబునఁ దపియించు నమ్మహ్యాళనును పలక్షించి సమంత్రకంబుగాఁ జక్రింబెక్కువిక్రమంబునఁ బ్రయోగించుటయును.

చ॥ ఆవియును భూనభోంతరమువంతయు నిండి సురారిగుండియల్ |
చెదరగమండుచుం సరగఁ జెంగటికిం జను దేర భీరుఁడై |
బెవరియుతండు బెండువడి బగ్గలికా ! పరమేశ్వరా ! మదా |
పదదొలగింపరా ! యనుచుఁ బైఁబడి లింగము గౌఁగిలించెదన్ ||

క॥ కనిభక్తవత్సలుండుగాఁ బుర శంకరుఁ డంతఁ బొలిచి బ్రహ్మరికరుణన్ |
గనుఁగొని వెఱవకు వత్సా ! యని వచ్చెదుఁ విష్ణుచక్రమ్ము లవ్రమింగెన్ ||

గీ॥ మ్రింగె శ్రీచక్రమురహరి ప్రోచి మించు హరుని |
తెరుదురనిలఁ జాల క్రాల్లు బెదరి హరిని |
నెమరనిడికొని శివునకు నిచ్చె దనెదు |
పాడవనిట్లని విసుతింపఁ దొడఁగె ప్రుడు ||

శ్లో॥ దాక్షాయణీ ప్రణయల స్థో జగంధయాత వక్షః కవాటకలితః |
శ్చత్సుస్స పర్వాలసదక్ష యత్కాంతి కరబుత్సాధి నాథముకుటః |
అక్షీణసత్వజితయక్షే భ భక్షుక మహోక్షోత్తమోర్వగమనః |
త్క్షాకరోబహవిపక్షే షురక్షితజితాక్షః శుభం దిశతు నః ||

వ॥ అని గీర్వాణులు గీర్వాణవాణుల మెండుగఁ గొండాడుచుండ నంతలో విష్ణుండు స్వర్ణాబ్జ సహస్రంబున శివునకుం బూజగావింపం దొడంగె నప్పుడు శంకరుం డతనిని యమంబరయ నెంచి సహస్రంబునం దొక్క సూనంబు నరిబుగావించె నది తెలిసి విష్ణుండును.

క॥ ఖరకరనఖరములవ్వడిఁ | బెరఁగెదుతన కన్ను వెలికి వారకపూజా |
కరపాత్రమునందిడి శం | కరునెమ్మది వేడెనపుడుఁ గరమాలలారన్ ||

సీ॥ కన్నిడి పూజించి తన్ను వేడెడు వెన్ను నకుఁ బ్రసన్నుండై పినాకపాణి
యర్చనేకోనసహస్ర పత్రసహస్ర సొగసించె నావైష్ణ వేక్షణంబు |

చక్రార్థియైనట్టి చక్రికిఁ జక్రంబు గారవించి యొసంగి కరుణ మెఱయఁ
దనరారునట్టుల దయఁజూచెనపుడు వే ల్పులపిండు దేవర పొగడి పొగడి
నిజనివాసంబునకుఁబోయె నజుఁడు హరియు
శివుని, శివ, గంగఁ బ్రస్తుతుల్ సేయుచుండ
నల్ల పరమేశ్వరుఁడు కృపాయత్తుఁడగుచు
నభయ హస్తంబిడుచు వారి నాదరించె॥

వ॥ అని మఱియును హాలాహలపాన కథాక్రమంబును మహాప్రభావ భూయిష్ఠంబగు యాలకింపుఁడు.

చ॥ తొలుత సురాసురుల్ గలసి తోరపు వేడుకఁ బాలవెల్లిలోఁ
పలఁ బరమౌషధుల్ విడిచి వాసుకిత్రాఁడుల మందరాచలం
బలరిడు కవ్వమైబఱఁగ నాయమృతంబును బొందగోరి పెం
బలిమి కఁద్రచ్చుచుండఁ బ్రభవంబయి మించె హాలాహలం బటన్॥

ఉ॥ హాలహలానలంబు జగదంతర మింతయు శీకనిండియున్
జ్వాలల సర్వజంతు తతినాశము చేయఁ గడంగుడుం గడున్
వేలుపులెల్ల నార్తపడి విష్ణునిఁజేరి యుపద్రవంబు త
త్కాలజ మంతయుం దెలిపి కావుమటంచును వేఁడి రెంతయున్॥

గీ॥ వెన్నుఁడమ్మాట విని లోననెన్నికొనుచు
ముజ్జగంబులు నిండంగఁ బొంగునట్టి
హాలహలంబుఁ బ్రతీక్షించి హడలిపోయి
వేలుపులఁజూచి యిట్లను వెగడుమాట॥

గీ॥ కన్ను దెఱచిన సర్వంబుఁ గ్రాగిపోవ
నాచరింపగ శక్తుండు హరుఁడతండు
గాక తక్కొరులెవ్వరి క్రింతమాన్పఁ
జాల రాతని శరణంబుఁ జనఁగవలయు॥

చ॥ అనుటయు నెల్లరుంగలసి యాపరమేశ్వరు చెంతఁజేరి యో
త్రిణయన! సర్వలోకపతి? దేవ! మునీశ్వరవందనీయ! మే
మనదలమై త్వదేక శరణార్థులమై భవదంఘ్రి పద్మముల్
గని కొలువంగవచ్చితిమి కన్గొని మావెతలెల్లఁ దీర్చవే॥

సీ॥ చావులేకుండఁ జేసెడు శశ్వదౌష
ధమును పేమందగా నెంచి దారితప్పి

పాలసంద్రము మథియించి పాల్పడితి
మధిక విషవహ్నికీలల కవధరింపు॥

క॥ లోకములు పదియునాలుగుఁ । జీకాకుపడియె సకలజీవేశ్వర! మ
మ్మీకరణి నూరకుండక । గూఢం బాపింపు బ్రిదుకుమార్గం బభవా॥

క॥ అని యనేకవిధములఁ ద । న్నవయము వినుతించు దేవతాధిపుల పెన్
గనికరమునఁ గన్గొనుచుఁ జని హాలాహలమువట్టి చయ్యన మ్రింగెన్॥

సీ॥ అయ్యుపప్లవశాంతిగా నమరులెల్లఁ
దొంటియట్లుల మథియింపఁ దొడఁగి రంతఁ
గామధేనువుతోఁ గల్పకంబుతోడ
నచ్చరలతోడ లచ్చితో నమృత మెసఁగ॥

వ॥ మరియునందు నైరావణోచ్చైశ్శ్రవఃప్రభృతులతోఁ జంద్రుండు నావిర్భవించె నంత విషపా
నంబునం జేసి వివశుండైపడియున్న శివుని తుష్టోపశమనార్థంబుగా సురాసురులు
శిరంబున గంగఁ గట్టి చంద్రుం బెట్టియుని రంతరాభిషేకంబు నొనరించుచుండిరని చెప
డియును.

చ॥ అమృతము పుట్టినట్టి సమయంబున వేలుపులెల్ల వంచనా
క్రమమున సోకుమూకలను గన్నుగొనంగి హరించి వారికి
నమృతముఁ దారె మెక్కుటకు నాయితమౌట గ్రహించి సోమలా
సమయమునందు దేవగల సఖ్యము వీడి పరాక్రమంబునన్॥

వ॥ పైఁబడి ముష్టాముష్టిం బాహాబాహిం గచాకచిం బెనఁగిపోరుచుండి రట్టి సమయంబున
విష్ణుండు రాక్షసుల కమృతమిడిన పాములకు పాలుపోసినట్లగునని వారిని వంచింత
పందలంచి.

మ॥ తళుకుం బంగరుచాలు డీలిడెడు మేల్ దైవారు నెమ్మేనుతోన్
గులుకుం గుబ్బలు వాలుగన్నులును చిన్నంబోలు లేగౌను సం
దడు బాహ్వేంద్రధుక లిందు బింబము పస న్నిందించు నెమ్మోమునుం
గల నారీమణియై రమాధవుఁ డటన్ గన్పట్టె నప్పట్టునన్॥

ఉ॥ మోహినియై సమీపమున ముచ్చటలాడుచు నున్న వెన్నునిన్
మోహపరాత్ములై దనుజపుంగవులెల్లరు నల్లఁ గాంచి సం
దేహము లేక సుందరి గదే యని పాయని నిశ్చయంబునన్
దేహము గేహముల్ మఱచి తెంపున లోన గ్రహింప నెంచిరోః॥

వ॥ జగన్మోహిని యగు విష్ణుండును వారిచెంతకు దవ్వుల చను దాగుచుం దారుచుం బో యి,మీలో మీరేల యీరకల వాదుపెట్టుకొనియెదరు నేనుమధ్యస్థురాలనై మీయి రుదెఱంగులవారికి నమృతంబు పంచియిచ్చెదనని వారి,నొడంబరచి దేవదానవుల రెం డుపంక్తులుగా వేర్వేరం గూరుచుండబెట్టి వంచనాక్రమంబున నమృతంబసురుల కుం బోయక సురలకుం బోసినంతలోన॥

చ. అమృతము గట్టువేళ హరి యాసురవైరుల కీక వంచనా
క్రమమును బూని తా నపుడు గన్నెయె మోహినియై తగెన్ గళ
త్రము గను శంకరుండు గని దాని రమించె శాస్త్రయుక్
సుముఖుడు కాలభైరవుడు నుం జగమెల్ల నెఱుంగనై రటన్॥

క. హరిహరు లప్పుడు ప్రకృతీశ్వరభావము నొంది సకలజగములయందున్
బరివర్తించిరి గావున నేకింతగ శంకరుండె ప్రభు వండ్రబుధుల్

వ. అనియునుం గాక మఱియును॥

శా. ఇచ్ఛాశక్తి యొకండు తొల్తను నిజాహీనప్రభావంబునన్
స్వచ్ఛందక్రియ సంభవించి భువనాంతర్భాగమం దవ్వనే
నిచ్ఛం దీర్పసమర్థుడైనపతితో నేకత్వముం బొందగా
నచ్ఛాంతఃపదమందునం దలచి బ్రహ్మం జేసె నొక్కింతలోన్

గీ. చేసి యతని దన్ను జేపట్టు మనివేడ
నతడు శక్తిహీనుడైనకతన
నన్ను జెల్ల వేను ముమ్మాటికిని నిన్ను
గవయ జాల ననిన కనలి శక్తి.

గీ. ఫాలనేత్రాగ్ని వానిని భస్మముగను
జేసి నారాయణుని సృష్టిచేసి నన్ను
గలియు మంచును వేడగా దలకి యాతడ
డట్టె పలికెను బలికిన శక్తి పలికె.

శా. అంతన్ రుద్రుని జేసి తన్ను గవయన్ బ్రార్థింపగా నాతడున్
స్వాంతంబందున చింత చేసియును నా శక్తి స్వరూపంబుతో
గాంతా నీదగు ఫాలనేత్రము నొసంగన్ జూచితే నాకు నే
నంత న్నీ మదభుక్తయౌ దీర్పుటకునై యత్నంబు గావించెదన్.

చ. అటువుడు నట్లకాక యని యాయమ యెంతయు సంతసించి తానే
తనదు ఫాలనేత్రము నుదారత నాతని కిచ్చి నన్ను నీ

జనితనుగా గ్రహింపు మని ప్రార్థనం బచరించుచుండగాఁ
గనలి యాతండు భస్మమునుగా నలిపెం దిక కంట దానినిన్.

సీ. నలిపి తదీయభస్మమును సామ్ముగఁ బ్రోవులు రెండు చేసి యం
దుఁ నొకటన్ భవానిఁ దమిలోఁ గడనొక్కటి శ్రీసరస్వతీ
లలనలఁ జేసి తొంటిచ్చెలిలాలనముల్ గని తావరించి పెం
డిలియయి కోర్కు లూఱ బ్రకటించుచు నుండె మహత్వ మెంతయో.

క. లచ్చికిఁ బలుకులమొలఁదికి నచ్చినమగ లేచట వేసి నలువుపడుదురో
ముచ్చటలు దీఱ నంచన్న యిచ్చెను నలభస్మరాసు లారసి యంతన్.

క. ఒకభస్మరాసి హరి వేఁ రొకరాసిన్ విధిని జేసి యుల్లం బలరన్
ప్రకటముగ వేడుకలు చిక్కనిన్ భారతికి నిచ్చి చేసెన్ శుభముల్.

చ. హరుఁడు హరిన్ విధాతను బ్రయత్నమునన్ విరచించి యట్లు వా
రిరువురకుం బ్రపోషణము సృష్టియు నొఁ బను లప్పగించియున్
నిరతము వారి నందుపయి నిల్పి కృతుల్ గ్రహియించు చవ్విధు
వ్వరమగు నాశనక్రియ జగంబునఁ దాను వహించె దక్షుఁడై.

వ. ఇట్లయిన హరివిధుల వలన లోకంబులు లోకేశులు నేర్పడియెనని చెప్పెడియు.

గీ. హరుఁడు సలిపినన్ని పరకార్యములలోన
శౌరి లేశమంత సలుపలేడు
శౌరి సలిపినన్ని సత్కార్యములలోన
నలువ లేశమంత సలుపలేడు.

చ. హరి నరసింహమూర్తియయి యుద్దనుజుంబరి మార్చి నాతని
ధరఁ జరివత్తురే యెవ రుదారత నావుడు బ్రహ్మపుత్రుచే
హరుఁడు నతింగి యుగ్రుఁడయి హమ్మని శారభరూపధారియై
హరిని వణింపలేదె యతఁడల్పుఁడె నాతని నెన్న శక్యమే.

చ. హరియొక గండభేరుఁడు మహాభయరూపము దాల్చువంతలో
హరుఁ డొక సాళువంబయి కృధానల భీషణరోషమూర్తియై
హరిహరిఁ గూల్పఁడే యతఁడు పూజ్యుఁడు గాడె మహామహుం డనన్
బరఁగినవాఁడు గాడె బుధవర్గము మేలని సన్నుతింపదే.

శా. ఎవ్వం డక్షయుఁ డప్రమేయుఁడు త్రిలోకేశుండు సర్వాత్మకుం
డెవ్వం డా నిరవగ్రహుండు సకలాభీష్టార్థ సంధాయకుం

దివ్యుండాశ్రిత రక్షకుండు వెలిలో నెవ్వండు వెల్గొందునో
యవ్వాని న్నిళులేటియుం మదిలో హర్షింపరే భూసురుల్.

మ. హరుఁడే కర్త హరుండె భోక్త హరుఁడే ప్రాణంబునుం బ్రాణియున్
హరుఁడే దాత హరుండె నేత హరుఁడే నానాప్రపంచంబులున్
హరుఁడే సర్వము వానికన్న నణువైనం భిన్నమై లేద యా
హరునిన్ సర్వజగత్ప్రభుండయిన వేల్పంచాడఁ గాఁ జెల్లదే.

వ. అతండు మహానుభావుం డతని మాహాత్మ్యం బభివర్ణించుట కెవ్వారునుం జాల రీయ
ర్థంబు దేటపడ నొక్క యితిహాసంబు గలదని చెప్పుటయును.

క. విని సంతసించి నైమిశ। వనవాసులు సూతుఁ జూచి పరమాదరులై,
మునివినుత తత్కథాక్రమ। మును వినుపింపవె యటంచు మొగి వేఁడుటయున్.

ఆశ్వాసాంతము.

శా. రంగాంభోదర శుక్తి మౌక్తికమతి ప్రాంచద్గుణ స్ఫూర్త మ
త్తుంగోజఃకలితం బనర్ఘ ముజగత్ స్తోత్రాగ్ర రాజాధిరా
ట్శృంగారాభరణాయమానము సుమంత్రి స్వాతి మేఘోద్భవం
బంగోత్తుంగము వేంకటేశ బిరుదాఖ్యాతంబు వర్ధిల్లుతన్.

క. దినదినము తనదు పంక్తిని। బనితములగు పంచభక్ష్యపరమాన్నంబుల్,
జనులకుఁ దృప్తిగ నిడు నా। ఘనునిం బోషించు శాశ్వతా విశ్వేశా.

మాలిని॥ నిరుపమగుణకోశా నిత్యసత్యప్రకాశా। వరసురకలనాశా వాసుదేవాద్యధీశా।
పరిహృతభవపాశా పాలితాత్మీయదేశా। సరసహృదయవేశా సర్వలోకేశ్వరేశా॥

గద్యము॥ ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర, వేంకటయజ్వాగ్రపుత్ర, సమారాధిత విబుధరాజ, శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ ప్రణీతంబైన భగవద్విలాసంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

—:0:—

శ్రీ

భగవద్విలాసము

తృతీయాశ్వాసము.

క. శ్రీమీన్మృణ్మయేశ్వర । నేమియి సేవించిమించు నిహితగుణుసా
శ్యామాపంతులవంశజుఁ । బ్రేమన్ రక్షింపు మెపుడు శ్రీవిశ్వేశా.

వ. అవధరింపు మక్కథకుండు శౌనకాది మహామునుల కిట్లనియె నట్లుశంకరుండు సకలజగదారాధ్యుండై పరివర్తింపుచు.

క. తనలోనం దన్నే చూచుచు । ఘనముగ దపియించుచుండి క్రతుభర్గ్యాదులన్
గనికరమునఁ గాపాడుచు । ననయము వర్తించు వైభవాంచితుఁడగుచున్.

క. సృష్టి స్థితిలయముల పని । నిష్టముమైఁ దాను జేసి యితరుల చేతన్
స్పష్టముగాఁ జేయించి వి । శిష్టుండగుచుండి వెలుఁగు శ్రీమింగన్.

వ. ఇట్లఖిల జగజ్జేగీయమానుండై సర్వోత్కృష్టుండై ప్రకాశించుచు.

మ. ఒకనాఁ డిందుధరుండు పార్వతిగూఁడా నుల్లాసమేపారఁగా
నకలంకంబగు వెండికొండపయి నింద్రాదుల్ నతుల్ సేయఁగా
నికటంబందున నందికేశుఁడుతగన్ నిండోలగంబుండె సు
ప్రకట ప్రాభవ వైభవంబుల జగద్వ్యాపార పారీణుఁడై.

వ. అట్టివృత్తాంతం బాకర్ణించి లక్ష్మీశ్వర సరస్వతీశ్వరులా సమయంబునం దారుసుంతో వలసినవారు గావున వేఱువేఱు దారుల నక్కైలాస శిఖరంబునకుం బ్రయాణంబయి రంత.

సీ. నీలంపుటాలుదా ద్రిలింపగాఁజాలు హారంబట్టు రెంటెంబు డంబుమీఱ
ననుబోరకౌస్తుభ మనుపేరుమొయిలఁగ్రొ క్కారుమెఱుంగనాఁ గరముదనర
కొంగేలఁదలకట్టు సింగాణివలమురి గుదసువాల్గుదెయును గొమరుమీఱుల
నెలమి దేవేరులై కలిమితేమయూసీల యును నేలచాన్నయుఁ దనరఁగొలువ
మొగి సనకసనందనముఖ మునులు వ్రేగ్గ
మేరువుగబోలు గరుడుని మీఁద నెక్కి
యిందు శేఖర ధవ వెండి కొండ
దండకరుదెంచె దనరాజధానినుండి.

సీ. పదియాఱువన్నె మేల్పసిఁడి నిబురుసించు సొమ్ములు దురువఁ సిగ్గుదలఁప
మల్లగుహారవళిఁ బోలు నలు మోములను సాల్గు వేదంబులరవంబు విస్తరిల్ల
వెన్నెలన్పదఁ జల్లు చిన్నిజాబిలిరేక గలకాంత మోములఁ గంతులిడఁగ
బంగారుగాదెనాఁ బడుభాజ్యవిద్యా ధనంబంతయును నిండి డంబు మీఱ
శారదాది మునీశ్వరుల్ చేరికొలువ
మిసిమి నిగ్గులుగమనంచ మీఁద నెక్కి
నిండు వైభవమేర్పడ వెండికొండ
దండ కరుదెంచెఁ దనరాజధానియంచు.

చ. వాణియు నజుండు నిట్టిమహావిభవంబున సర్వసేవలన్
బరువడినంటిరాఁ బరమభక్తి రతిన్వడి వెండికొండకున్
గిరిశుని గొల్వవచ్చి యటఁ గించిదుపాంతరమందు వస్త్ర సం
భరితములైన గేహముల వాసము చేసిరి కొన్నివారముల్.

గీ. ఇట్లు కైలాసగిరిచెంత నసత మెసఁగ
నిరుదెఱంగుల వార లహీనగతుల
విడిసియుండఁగ నొకనాఁడు వీరవారు
నెంచఁగలసి యేమియొ ప్రసంగించుకొనుచు.

క. నేనెక్కువ నేనెక్కువ । నే నెంతయుఁ బాలువాఁడ నీ లోకములన్
నీ నెక్కువ నేనెక్కువ । నే నెంతయు జాలువాఁడ నీ కేఁదులలోన్.

వ. అని వాగ్వాదంబు జరుగుసమయంబున నయ్యాదికారణుండు దప్పర మేష్ఠి దిక్కు నెం
గంబై కృధాసలవంతహ్యాప్త మానసుండై ధిక్కరించుచు నిట్లనియె,

క. ఎల్లచరాచర జగముల । నొల్లంబోకుండ గాచి యో మెదనెప్పుడున్
జల్లని చూపుల బ్రోచెదఁ । దల్లియు గా బిడ్డలట్లు దెలియవె వత్సా.

గీ. కడుపు చెడఁ బుట్టితివి నాకుఁ గొడుకురూపు
లోడనున్నట్టిదాయవు తొడరి నీవు
నన్నుఁ గలహింపనుంటివి నలువ! తండ్రి
పెద్దయనుమాట పెడతలఁ బెట్టితౌర,

క. నాలుగు నోరులు నిండఁగ । పాలీశంఖమునఁ బోసి పాలించితి నా
పాలని యిటు మచ్చరింపం । జాలితివేమందు నిన్ను సత్పుత్రకుఁడా.

ఆ. తండ్రియగు నన్ను బెదరింపఁ దలఁచితీవు.
గ్రుడ్డు పిల్లను భ్రమియింపఁ గోరినట్లు

చెప్పినవుముందు వచ్చినచెవులకన్న
వరుసవచ్చిన కొమ్ములే వాఁడియనుచు.

మత్తకోకిల॥ వావియింతయు లేకపోఁతునుఁ బట్టికూడి చరించునే
వివేకము లేకయిట్టులు హీనమానసమూని వ
న్నివిధంబుల ధిక్కరించుచు నేనిమేఁటి పటించుచుం
టివలావలఁ జూడవింతయు నెంత వెంబరవిత్తువో.

వ. మరియు నాప్రభావంబు నాకర్ణింపుము.

సీ. పెనుచేపనై తొలి మినుకుతెక్కలి కాని యక్కసిపన్నిట దాసినాఁడ
తాబేలనై నీటఁ దతికొండమునుఁగ కుండఁగ నెత్తిపీపున దాపినాఁడ
పోత్రినై పాతాళమునదూరి వరగరుకంటి సోమకునిఁ జావఁగొట్టినాఁడ
నరసింహమూర్తినై వెఁగిభక్తులఁ బ్రోవ సురవైరిఁ గ్రేల్మిఁ జలఁగినాఁడ
వడుగనై యబ్బలీంద్రు నుక్కడఁచినాఁడ
భార్గవుఁడనై దురాత్ములఁ బాపినాఁడ
రాముఁడనై రావణాదుల రాసినాఁడ
బలుఁడనై కంసముఖ్యులఁ గెలిచినాఁడ.

గీ. బుద్ధుఁడనై ధర్మముల నారు వోసినాఁడ
కలికినై దుష్టులనుజంపఁ గడఁగువాఁడ
మరియు నెందఱి నే దుష్టనరులఁ గూల్చి
నాఁడ జగమెల్లఁ బ్రోచినవాఁడ నేను.

వ. మరియు నాయనుగ్రహంబెట్టి దంటివేని.

సీ. మకరిచే మదమరి మఱిగి పెట్టిగి వేఁడఁ గరిరాజుఁ గాచితిఁ గరుణతోడఁ
జలపట్టి సవము చిక్కఁ బెట్టు సోకుల గిట్టి గాధేయు రక్షించినాఁడ
నరులువలువలొల్వ వాక్ప్రష్టయనుకృష్ణ మానముచెదురున మనిచినాఁడ
జనకుచేఁ గటకటపనివేఁగు ప్రహ్లాదుఁ గోదడిగ్చి ప్రోచితి గొనబుతోడ
మరియు నెన్నియో నాపదల్మాన్పి జగము
సారెసారెకుఁ బ్రోచితి జలజగర్భ
యేవిధంబునఁ జూచిన నీవు నాకు
వంతుపత్తువె వేయువవంతులైన.

వ. అనిపలికిన రోషకషాయితేక్షణుండై కటకటంబడి యయ్యబ్జోద్భవుఁ జూచి పలుకుం
చు నుపాలంభనపూర్వంబుగా సురజ్యేష్ఠుండిట్లనియె.

క. ఎల్లచరాచరజగముల । నెల్లను గా నేను జేసి తేలించుచుఁ గా
నెల్లరకు నేను దేవుఁడఁ గల్లయొకింతయును లేదు గా కమలాక్షా.

గీ. కడుపు చెడబుట్టితంటివి వెడఁగుమాట
నీవు నేబిడ్డననుమాట నిజముకాదు
నిన్ను నన్నును సృజియించియున్నవాఁడు
దేవుఁడొకఁడుండె వాఁడు నేనై వెలసితి.

క. పెద్దను బెద్దనుచు నీ । పెద్దటికము వాదు కేలన వివరించితి వా
పెద్దవడు నెఱుఁగ నెఱిసిన । పెద్దయనందగును పెద్ద విజ్ఞుఁడు గాఁడే.

గీ. కానిపోనీయటంచు నే లేనిపోని
గౌరవము నీదు తలఁబెట్టి కార్యకలన
మెలఁగుచుండుఁడుఁ దప్పయ్యె మెల్ల మెల్ల
నేడు మేకయి బిగిసిన జోకవచ్చె.

సీ. నీవావివరసలు వావాయుచుఁ గరావె మేనత్తఁగో[?] కామించినపుడు
నీనిష్ఠ నియమముల్ నెగడొందగాలేదె శ్రోత్రులయిండ్లలో ద్రేలువప్పు ను[?]
నీపర్యుచుర్యాద లేపండియుండవే వెన్నలుదొంగిల వెతలునపుడు
నీ పేర్ప్రతిష్ఠలు రూపింపగారావె గాజులుకోడిల్లోని గ్రాలునపుడు
మాటలకు నేమి కలవుపో బూటకముగఁ
గల్పనలు చేసి ప్రోగులు గా సిరంగ
నీదు తెన్నిని జెప్పనా చేతకాది
తెరుల కెఱుఁగింపనందఱు గురువు లౌర.

ఉ. పెంచిన విష్టపంబులని శ్రీకములాడితి వింతవట్టునే
నెంచి సృజింపకున్న మరియే విభరించెద నీవు చెప్పు ని
ర్మించిన గోడగన్పడుచు మించినఁ గాదొకో చిత్రముల్ విని
ర్మించుట లవ్వి లేనియెడ మేల్గానఁ జాలునె యవ్విచిత్రముల్.

వ. అని మరియు నాపరిభావసామర్థ్యంబులు ననన్యసామాన్యంబులు.

సీ. వేదశాస్త్రాది సద్విద్యల కెల్ల నా కడుపుమేల్ జాలునా గనియె సుమ్ము
వాజిమేధాను లధ్వరము లెన్నియోఁ జేసి భుక్తిఁ గల్గించితి బుధుల కెల్ల
నంతలింతలు సేయ నింతలంతలు సేయు నా చేతి వ్రాలె నూ నట్లు వుమీఱు
భుక్తి ముక్తులొసంగి భక్తకోటుల నెందఱినో ప్రోచినది జగద్వినుత మెకద

మఱియు నెన్నేని సత్క్రియల్ నెఱపి జగము
సారెసారెకుఁ బ్రోచితి సారసాక్ష
యేవిధంబునఁ జూచిన నీవు నాకు
వంతువెత్తువె వేయవవంతు నైన

వ. ఆ యిరువురు నేను నేనని కలహించుకొనుచుండు నవసరంబునఁ గలహప్రియుం డగు నారదుం డదియంతయుం గన్నులకు విందుగాఁ గనుంగొనుచు నెన్నటికిం బోటు వెట్టక పెనుపెనవారిం బురికొల్పుచుం బోరించుచుండె నప్పుడు.

క. ప్రళయానల సదృశుండై జలజోద్భవుఁ డప్పుడు మండి చయ్యన నైజం
బలఘుతరంబగు నస్త్రము చలియింపక తెగిచి విడిచె జలజాక్షుపయిన్.

క. ఆదివ్యాస్త్రము మండుచు నాదేవాధీశు మీఁద నడచుట నతఁడున్
లోఁ దెలిసి దాని నడఁపఁగ నాదిత్య నిభంబు చక్ర మదరించె వడిన్.

క. ఆచుట్టువాలు మండుచు నా చతురాస్యాస్త్రి వరము నారసి దరియన్
వేచని గదియఁదు రెంటికి భూచక్రము సంచలించు పోరటయ్యెఁ గడున్.

వ. అట్లు ప్రళయకాలానలాభీల జ్వాలజాలంబులం గ్రమ్ముకొని బ్రహ్మాస్త్రంబును చ
క్రంబునుం గలసి యవక్ర విక్రమ క్రమంబుల బోరుచుండె నప్పుడు.

మ. ధరకంపించెఁ బయోనిధుల్ గలఁగెఁ బాతాళంబు భేదిల్లె ది
క్కరులున్ గ్రుంగె ననంతుఁ డున్నడిరె రిక్కల్ రాలె భూమీధ్రముల్
గిరిగన్ విష్ణుపదంబు చేలి పగిలెన్ వేవెల్గు తేవెల్గునున్
దిరమేదం గతి దప్పి రెల్లకడలం దీపించెఁ బెంజీకటుల్.

వ. ఇట్లు బ్రహ్మాండప్రళయంబు వోయిన నెల్లరకు గుండె తల్లడంబుగా నున్న యయ్యవసరం
బున దేవర్షిప్రేరితుండై నారదుండు కైలాసంబునకు నిర్గమించి పార్వతీ పరమేశ్వ
రులకు నదృత్తాంతంబంతయు సవిస్తరంబుగా నెఱిఁగించి.

శా. ఏ చక్రాస్త్రము దాల్చి ముజ్జగములందే పొంది దీపింతునే
నా చేతన్ సచరాచరంబు జగమెన్నన్ రక్షణంబందునే
నా చూచాయల సర్వమున్ బొదలుచు వర్తించు నా నట్టి నా
ప్రాముఖ్యప్రభ వేనికిం గలదు పోల్పన్నెన్నె వేల్పెంతటన్.

వ. అని విష్ణుండును.

శా. ఆహా నాకరమందు భీషమగు బ్రహ్మాస్త్రంబు భాసిల్లు నా
మాహాత్మ్యంబున సర్వలోకరచనా మార్గంబు వర్ధించు నా
కూహింపన్ సముఁడీ జగత్త్రయమునం దొక్కండు లేఁడెన్న సరి

దేహంబేమి సమస్తనాథుఁడను దేనేనా నిట్లాక్రందటున్.

వ. అని బ్రహ్మయును సర్వదా గర్వంబునం బ్రవర్తింతుమెట్టివారి గర్వంబు సర్వంబుఁ ఖర్వంబుగాఁ జేయుచు నిప్పుడైన యీజగదుపద్రవంబుడిగించి రక్షింపఁజేయునిన ప్రభ్వి యగుఁ గాతమని పరమేశ్వరుఁ గొలుదును.

శా. అంతర్ధానమునొంది సంభ్రమముతో నచ్చోటు బ్రహ్మాస్త్రివ
క్రాంతర్భాగము సందు బ్రహ్మాస్త్రము గా నాకాశభూమధ్యమం
దంతింతేని కొలంతలేనట్టులు లింగాకారమున్ దాల్చి రా
ద్ధాంతాకాశములేని మార్గమున నందావిర్భవం బందెనన్.

శా. చక్రాస్త్రంబులు రెండు చెందుకడలన్ సర్వేశలింగంబు ని
ర్వక్రప్రక్రియ నంటి మంట లుబుకన్ బ్రక్రాంతి గైకొంచు భూ
చక్రంబందున సోలి బ్రాలె నది విష్వక్సేనలోకేశు లం
తే క్రాంతిం గొనిచూచి భీతిలిరిలోఁ దీంక్షింపనిర్విణ్ణులై.

క. ద్యావాపృథ్వ్యవకాశం బీవరుసన్నిండబెటిగ నిది భూతంబో,
దేవరమాయయొ మరిదే! గోవిద్ధారం బటంచుఁ దొట్రిలిరి సురల్.

వ. అట్టెల్లరు హాహాకారంబు చేయుచు.

క. వింధ్యం బాఁకిడినట్టుల! వంధ్యప్రతిభం దిగంత వసుధాంబరముల్,
సాంధ్యారుణ రక్తిమగా! వంధ్యంబుగఁ జేయుచుండె భయదంబిదియై

గీ. హరియుఁ బరమేష్ఠియును ఋషులు వరయక్ష్య
ఖేచరులు వారికిఁ బొరపొచ్చె మేలవచ్చె
నడుము నీయుప్రదవమ్మేల దొడలిభువన
కోటుల కటంచు నెల్లరు గొతిలఁగుచున్.

వ. అపుడు నారదుం డెట్టకేలకు హరి పరమేష్ఠుల చెంతఁ జేరి హరునికడకుం దనపోయి వచ్చిన యుదంతంబంతయుం దెలిపించి యో దైవతాధిపులారా మీలో మీకగు నైకయ్యంబు నివారింప శంకరుండే లింగాకారంబున మీ శస్త్రాస్త్రమధ్యమం దావిర్భవించె జగంబు మీ మీ తారతమ్యం బెఱుంగుటకుఁ దగినయదనయ్యె నిమ్మహాలింగంబు నే చేఁదు భువనంబు లంటియుండునని తోఁచుచున్నయవి. మీలో నెవ్వరీలింగంబునాద్యంతంబు లెఱింగివత్తురో వారయుఁ బ్యారేఁ ముల్లోకంబులం బూజనీయులు మహానుభావులు ఘనులునగుదురు వారునకాఁ రతఁ నుతూహలాయత్తచిత్తులై తత్తరంపడి యాదియంతటి కార్యంబని గరువంబునొంది రంతట.

సీ॥ అంచపై నెక్కి యజుఁ డూర్ధ్వ మరయఁ జేగ
హరియుఁ గిటియై యధోభాగ మరయఁ జేగ
కార్య మెవ్వైనఁ గాని లోకంబునందుఁ
బట్టుదలమాత్ర మెదుగ జెప్పట్టునందు.

ఉ. మీఁదరయంగ నేగు పరమేష్ఠి యనేక యుగంబు లేగి యు
త్పాదరలీలఁ బన్నిద మెకంగొలువం దలపోసి తత్ప్రద్ధ్నుఁడై
బాదుక్షోనంగ నీక వడిఁ బాతుము దవ్వుగఁ బోయి పోయి తా
జీదరి కేదియుం గనక నెంతయుఁ జింతల వంతలం బొగ్గిణ్.

శా. ఎంతే దూరము పోయి యున్నరియుం దా నేంగ నో భోటికా
క్రాంతై వచ్చిన దాపగింజ నరపాలేర్యై కనంబడ్డ వా
క్రాంతుం డింతన రాని చింతగొని వే గంటెల్లు లేపోయి రాఁ
జింతిల్లే నమ్ము వాసుమ్వంబున కనంగ జేతోల్పు దాటింపు చున్.

క. లోలియుఁ దోలిన వార్వము। జాలింబడి సోలి పెక్కిఁ జితశేక కదుం
దూలి పిపాసల పుచ్చుసు నేలకుఁ జొగఁబ డగఁ జొచ్చి నిలువఁగ లేకన్.

క. నలు వమీఁద కేగ నిలువ నూపినవంత
నిలిపి నిగుడలేక డాగులు చెంది
క్రింది క్రింది కింద కింద మక గా వ్యధ
యత్నమునఁ బడంగ నయ్యో యపుడు.

వ. హిరణ్యగర్భుండు ట్లుచింతించె.

ఉ. వెన్నునికన్న మిన్నయని వేడుక లోకము లన్ని మీఁద
నున్నది సత్యలోకమిది యున్నరిదీనికి మీఁద నెన్నియే
నున్న వస్వర్గ్య లోకముల పోయి వియున్నియ దాఁటి వచ్చి వే
నున్నమ నన్నుఁ దాఁటి యిది యున్నది యంతము కాన్నతంబునన్.

వ. అని మరియును.

సీ. శైలాసగిరికేగి కాశీసనాథుని దర్శనంబొనరింపఁ దలపనేల
తలఁచితిఁ బోనేను దామర సాత్ముండు నైక్యమైయచ్చట నాగనేల
యోగితిఁ బో మిన్న కాహారితో పట్టి సరపన్నిదంబు నే జలపనేల
జలదితిఁ బోపోక చిలిచిల్లాడుచు విష్ణుపై ప్రంబు విడువనేల॥
నిపచితివి బొమ్ము విద్దూర మడరు నన
లింగశీర్షముఁ జూడ నే లేవ నేల

లేచితిని బాహ్యము తుదముట్ట లేకయోసి
పోయితి నిఁకేమిసేయుదు నోయితండ్రి.

సీ. ఏమిసేయుదు దిక్కెవ్వరింక వసుస
వడుగుడిగఁ బాఱుచును మీఁదులరసికొనుచు
గ్రుక్కిళులుమ్రింగు వానికాదిక్కునుండి
యరుగుదెంచు గేదఁగి యొక్కఁ దరయవయ్యె.

వ- ఇట్లు గాంచి తనమనంబున.

మ. అది శుభ్రాభ్రమొ ? కాదు రాదిటకు, శుభ్రాంశుండో ? కాదిందుతే
జది దివ్యాపగయేమొ ? కాదది ప్రవాహం, బబ్జమో? కాదుకా
దది నీటంబొలుపొందు ,నందిరొయికో ? కాదద్దాను వల్కెళ్లతో
నిది ధావళ్యము నద్దెసల్ నెఱయ నాకెన్నంగనౌ నేమొకో.

వ. అని యద్దిక్కుమొగంబై దానిందిలకించుచునంతలో నదియునాకింతకాలంబువకుం గ్ర
మక్రమంబునఁ దనసమత్తుంబుసేరుటయు నతండు నద్దాని నీశ్వర క్షోంబునంముందు
కేతకీకుసుదళంబుగా సిద్ధాంతీకరించిదానింజూచి యిట్లనియె.

చ. అలరెడు కేతకీకుసుమమా ! యెటనుండియొ వచ్చుచుంటి నీ
వెలుఁగువహించి శోభనము జెంతయు దిక్కులఁ బిక్కటిల్ల నే
నిలవిడి యూర్ధ్వలోకముల కేగఁగడంగితి నేండ్లుపూండ్లుగా
నలసితిని యథార్థముదయామతి నానతి యిచ్చిపోదవే.

క. చతురాననుఁడ నేనాక । మతిమాలిన పనికిఁగడఁగి మాత్సర్యముతో
మితిమీఱి దిక్కుమాలిన । గతిఁబడితిఁ దీనునన్నుఁ గావవె సుమమా.

చ. అనఁదది యిట్లులంచనియె నార్యమదీయమహా ప్రవర్తనం
బంయము శోచనీయ మదియంతయు నీకిటు విన్నవించెద
న్వినుము శివోత్తమాంగమున నే వసియించి వెలుంగుచుండఁ గ
న్గొని సహియింపలేక శశి కోపపరివృత పాపచిత్తుఁడై.

స్రగ్ధర॥ ఈవే నే వెన్నగా కీర్తుడని శిరమునం డేకమై యిర్వురుంజే
రావేయఁ ఱ్ఱోన్యవైర ప్రహరణములాగి రాజు నే నీవుబంటో
నావంక నిల్వునిల్వ దగదు తొలఁగుమా నాలిగేదంగి యించుకా
చెప్పుండీ మిత్రముం జేయ నిచి పెచెలఁగాఁ జెంపుమోదెచె తాత్రా.

ఉ. తొప్పఁదనే శశంకరునితో శశి చేసిన చేత దెల్పియూ
పాపి పళాంగ శాపగుఁడ పాశశంక చయూనిఁతుండు

రాపిన మేటివాఁడు తనకన్న మెఱుంగయి తానిఁకెవ్వరు న
న్నోపక యిట్లు చేసెఁ గరుణోదధి గాదిలి నన్నుఁ గావవే.

ము. అనవామోఘ్రిని వాలకించి యభవుం డోగాదుపో రమ్మటం
చన లేదూఁకస్థాణుఁ డైపరఁగె నేనట్టున్న పుట్లనుం
డినగోడాపని వీడివచ్చితిని వాఁడే నేఁటి కెన్నేఁడులో
వినుపంజాలను గాని పోయెయుగముల్ వేవేలునుం గోటులున్.

క. దీనత మైదికొక్కవ్వరిఁ । గానక యిటువోవు నాకు ఘనభాగ్యము నాఁ
గానంగబడితి కరుణా । స్థానమ ! నన్నోమఁగదవె తత్పరత మెయిన్

వ. అని యనేకవిధంబుల దైన్యంబుదోప విన్నవింపు నక్కేతకీ సుమరాజము బ్రహ్మ ప్రార్థిం
చి మించిన వేడ్క నక్కమలాసనుండిట్లనియె.

క. జోగిరయు జోగియుఁ బూసిన । బాగుగ బసుమంబు ఫాలు పసిఁడిన్ దోఁచెన్
వీగతి నాగతి యొకఁడై । మూగెను మనకిదిదిక్కు పుష్పవతంసా.

వ. అయినను నీకువచ్చినభయంబు లేదు. నేనిన్నుతలంబెట్టుకొని మన్నించెద మున మొన్నటి
కిఁ ందాఁడ బాయకుండుననియా కాగనే నీ శివలింగాగ్రంబు చూచివత్తునని యింద్రాది
బృందారక బృందంబులకడ నిందిరాసుందరునితోఁ బన్నిదంబు వచ్చివచ్చితి నీవ
టికావగింపలో నరభాగంబంత యయ్యునరాలేదని నీవచనంబునందేటు తెల్లంబయ్యె,
నాయంబవార్యంబును దిమ్మదిరిగి సొమ్మసిల్లినది, నే నింక నొకయుడుగు పేఁఱెదని
మీఁదికింజనవాలు, అగమ్యము గోచరంబగు నిక్కడ చిక్కకొని చీకాకుపడుచున్న
వాఁడ నిట్టియెడను పాయంబొండు నామదికింపొడగట్టిన యది నేనీ శివలింగాగ్రంబు
చూచిరాలేదంటి నేని పదుగురిలోన వ్రబాటగు నెవ్వరును నా మొగంబైనఁ జూచువా
రుండరు గావున లింగాగ్రంబు చూచివచ్చితినని చెప్పెద. సాక్షివై నీవు నట్లచెప్పె
దవుగాక. అపుడు నా పంతంబుచెల్లి నన్ను నిగెల్చినవాఁడ నగుదు. నన్నెల్లరు
మిన్న యని సన్నుతించి సేవింతురని చెప్పిన నంగీకరించిన దానితో చెలిమినాటించి
శిరమునందాల్చి యథాగతక్రుత గమనుండయ్యె నంతనక్కడ.

శా. కాలంబైన రమేశ్వరుండు మిగులన్ గ్రొవ్వాడి బల్కొల్లలన్
కేళింబోలెను నేఁగొన్న్స్రుక్కొనుచుం గ్రిందైన లోకంబులన్
జాలం జూచుచు సుంతయైన శ్రీమురున్ బ్రాంతింబునఁ గాంక కా
శూలింపాదములంటఁజూచి వచనేశుఁ గెల్తునంచెంతయున్.

ఉ. లక్షలు కోటులర్బుదములైన మహాయుగముల్ క్రమంబునన్
వీక్షణసేయుచుం గడచి యోగ గ్రిందికి నేగి యోగి మ్న

దృతక్షణ చేయమి మఱి బలిపదంబునకవ్వలి కార్చిరయో జగ
త్సత్యము లక్ష్మీ పర్వముగఁ దార్చుచుఁ భారము లేక ధీరుఁడై

గీ. చెట్టు కుద కట్ట కేలకుఁ జెట్టు చివర
పట్టుకోలేక తనలోన దిట్ట చెడియు
గుట్టు విడిపెట్టి నిట్టూర్పు బిట్టు విడిచి
పెట్టు చిట్టట్టు లోపక యట్టె యుడను

గీ. బొమ్మ గరిసెల పతఁ జాల దిమ్మ దిరుగ
తిరిగి విసిగి వేసారి యా క్షీరివరుండు
పగలఁ బొగలుచు నిర్విణ్ణుఁడగుచు మిగుల
నోల్లఁబోయి మృదంబకరియ్యుల్లమందు.

వ. ఇంతింతనరాని చింతాసాగరంబున మునింగి యిట్లని పశ్చాత్తాపము నొందె.

చ. మనసు యొఖము వారిద్దుల నొక్క సట్ట మానుగ ప్రాసె సుననట్టి మేటికిన్
జనకుఁడితండటంచును నవ సర్వజగజ్జనముల్ నిజాత్మలన్
ఘనుఁడని సంస్మరించుచును గాంచుము గొల్చెద రట్టి వేము నా
ఘనతనుఁడయ్యు జేసికొన గానక కానిపథంబు పట్టితిన్.

గీ. ఉన్న గౌరవం బటుండనీయక పట్టి
లేనిపోని ప్రతిన లూని నాఁడు
కాపరిముల్లు దీసి కాలు గొట్టితి నవినాథ!
నేను పెడఁగుమూటఁ దునై నవాఁడ.

ఉ. ఏటికి శంకరున్గొలువ నేగితి నేటికిఁ దమ్మిచూలి వాఁ
డేటికి వచ్చె నచ్చటికి నేటికి బంధము వై చితింజలం
బేటికిఁ బూసితిన్ గలన నేటికిఁ జేసితి లింగమూల మ
ట్టేటికిఁ జూడవచ్చితి నిజేటికి వచ్చెను గర్వమయ్యయో.

వ. అని విచారించుచుండు నవసరంబున.

మ. కనుఁగొనయ్యె గిటి స్వరూపుఁ డగు వాలంజాత పత్రాయతే
క్షణుఁ డా స్వామికి నారభేంయి విలసత్కాంతిచ్ఛటాచ్ఛాదితా
యనమై శృంగ సముల్లిఖిత ద్వీపుల భూమ్యాకాశ భాగింబునై.
ఘనమై ఘాలముఖానిలక్షుభితదిగ్నాగ ప్రచారంబునై.

క. కనికామధేనువనుచును । మనమునఁ దలఁపోసి దానిమన్నించిక దుఃఖ
వినయము నేక క్షుకీణుం । డనఁదగి నికటమున కేగి హరియిల్లనియెన్,

శా. అమ్మా నేనొకయాత్రికాము స్నానమునం గదిశాంచి పేరాసనై
నమ్మాడిక్కుం జనుదెంచి న్యధునీకిబలెన్ వీక్షించుచుండంగ నీ
విమ్మై వచ్చితి నన్నుబ్రోవుటకునై యెంపుండి యెందేగదో
సమ్మోదంబునఁ దెల్పి తేర్పఁగదె నా స్వాంతంబు శాంతంబుగన్.

క. చతురాననులోఁగలహం । బతుకువడం జేసి ప్రతివలాడుచు నేనీ
శితికంఠుని పాదంబుల । క్షితిఁగన్గొనివత్తుననుచుఁ జేరితిచటకున్.

క. కోటానకోటియుగములు । నేఁటికిఁగడతేరెనిటకు నేవచ్చుటకున్
మేటియగు శివునిపాదము । లేటికినగపడవవింక నెంతటిలోనో.

క. సకల చరాచరజగములఁ । బ్రకటమ్మునఁ బ్రోచినట్టి పరమాత్ముఁడవే
నకలంకుఁడ లక్ష్మీరమ । ణికి రమణుఁడ గేశవుండ నీవెఱుఁగన్నో.

ఉ. నావుడు గామధేనువు మనంబున శౌరి నెఱింగి యిట్లనున్
దేవనిసున్ గ్రహించితిని దేవరపాదములంటి రాకనున్
భావనసేయఁజాల రెటువంటి రనీకిట రాకవమ్మయా
గావున వచ్చినట్లె చనగావలయుం గద నీకునింకిటన్.

క. అతనియనుగ్రహముననే । నతులితముగఁ బాత్రురాళ్ళ నైనకతమునన్
శితిగళుని పాదపూజం । బితమతినైయిటకువచ్చి చేరితిగదలో

వ. మనస్యున కాపదంబులున్న చోట్లనుండి యిటకు వచ్చుటకు మహాయోగంబు ల
గ్నదంబులకోలఁది నిర్గమింపుననిన నతండా దేవధేనువుం గాంచి నమస్కరించి
యిట్లనియె.

ఉ. నాకపకేలికిఁ వచ్చు సురనాథులచెంగట శంకరాంఘ్రులు
సోకమతింగనుఁగొనమి చొప్పడ నేనియు నట్లుకానిచో
నేకరణిన్ ఘటించెదవొ యేమియుపాయము సంతరించెదో
నాకొన్ని ప్రోవుమమ్మనను వాసవముఖ్య సురప్రపూజితా.

చ. అనవుడు సౌరభేయియును సార్వచరాచర లోకజాలమున్
గనుఁగొనునంత లోపునన కల్గగ మొగ్గనిల్గఁ జేయఁగాఁ
దపరినయట్టినీవనఁగఁ దక్కువయే మదిఁ జెంచిచూడ నీ
కును బ్రహ్మాధినాథునకుఁ గొంతయినన్ దనుభేదముండు నే.

వ. హరిహరులకు భేదంబు లేదని వేదంబులు వేదశిక్షంబులును ఘోషించుచున్నవి
గావున నీవెహరుండు హరుండె నీవు నీ వాతనిపదంబులారయుటది యెట్టిది వ్యావ
హారికపథంబునం బలికినదం త్రవేని వినుము. నీవా హరలింగ పాదమూలంబు నే

ణించివచ్చితివని నేనుసాక్ష్యంబీఁగలఁడావ నింకేల వృథాయాసంబేల పూసికవృత్తాంతమ్ము, పోపుకమనిన నతండందులకంగీకరించి పుడమీశుదౌడు కుందౌడుకొని యథాగతక్కృత గమనుండయ్యె ననంతరంబ.

చ. సురలును బాలసింహములుంగలని పొంపలరారఁగఁ గొల్వుడీఱవ
చ్చిరి పరమేష్ఠియుం హరియుఁ జెచ్చెరనచ్చటి కచ్చుముచ్చటల్
వరపుచు లింగమూర్ధమును బాదములుంగని వచ్చినారనుం
చనురుగ నెల్లవారలు నపోయనుచుల్ వినుతించుచుండఁగన్

వ. ఇట్లువచ్చి తాముపోయిచూచివచ్చి రనుటకుందార్ష్యాణంబుగా నజాండును హరియుఁ గేతకీదళంబును గామధేనువును సాక్షులుగానవధరింపుఁడనుటయు నింద్రాదులవా.

క. పొంగలిని గన్గొని జలజజుఁ । డగజాపాణీశశిరము నరసెనె యనవా
పొంగలియును శివునిశిరముం । దగిలిన చేనంచునజుఁడు దర్శించెకృపన్

గీ. సారథేయిఁజూచి శౌరిపదంబుల
జరసివచ్చె నట్టియునిన నదియ
యరసివచ్చెనంచు సాస్యములోఁ జెప్పి
లేదటంచుఁ దోఁక నూఁదిత్రిప్పె.

క. అనికూటసాక్ష్యమిచ్చియు । వనజోదరు వనజనాభు వర కేతకియున్
ఘనసారభియు గెల్వఁగ । చిన వేల్పులు సంసయంబు జెంద్రిడించు నెడన్

వ. అంతపాలాక్షుండక్షీణరూక్ష కషాయితాక్షుండై తక్షణంబ.

సీ. సకల చరాచర జంతుజాలములోడ బ్రహ్మాండ భాండంబు పగిలిపేల
ధరణీతలంబుపాతాళలోకముదాక భగ్గుమటంచును బగిలిపేల
సర్వనరశ్రేణు లుబ్బూఁతలూఁగుచుఁదల్లడిల్లఁగింపలుగాఁగ ధరణిగూల
ఘూర్ణిల్లి ఘూర్ణిల్లి ఘోరంబుగాసప్త వారిధుల్ మేలు మీఱితూల
వేలంపులగుండె బ్రద్దలై వ్రేలిసోల
భూతనాథుని లింగమభూతఫణితి
పటెలుమని రెండు ముక్కలై పడగనందు
భీషణాకృతి రుద్రుఁడావిర్భవించె.

వ. ఇట్లావిర్భవించిన రుద్రుఁడత్యంత రౌద్రరసంబున నసత్యవాదులగు నన్నలువురిఁ భస్మసాత్కృతులఁగావింతు గాకయనియున్న యవసరంబున నింద్రాదిబృందారకబృందంబులాక్రందనంబులు గావింపుచు నిట్లని ప్రార్థింపందొడంగిరి.

క. రక్షింపుము రక్షింపుము। రక్షింపుము పావకాక్ష రాజీవాక్షుం
డక్షయుఁడు విశ్వస్రష్టుఁడు। శిక్షింపం దగనివాఁ రజస్వగుణుఁ డునెక్.

వ. అని మఱియును.

సీ. జయగిరీశ సుతేశ జయజితకీనాశ జయనుత [illegible]వేశ జయగిరీశ
జయజగద్భరణాశ జయకృత్తిభవ [illegible] జయజితభవనాశ జయమహేశ
జయసర్వవిఘ్నేశ జయగౌరవనవేశ జ[illegible]కేశ జయవ్యాధీశ
జయ కలితరమేశ జయకృశబలనాశ జ[illegible] జయనదీశ
జయసకల భూగతనదేశ జయసతీశ
జయమనోజ్ఞ గగనకేశ జయఋషీశ
జయజగద్గత హృత్కోశ జయమహేశ
జయరతీశతను వినాశ జయమహేశ.

దండకం. శ్రీమన్మహాదేవ దేవాదిదేవా భవోద్బంధహృన్మౌనిమానానసోద్యత్కృతభావా
పృథివ్యబ్ధివహ్నివాయుతేజోంబరాత్మండవై విశ్వసాంతర్బహిర్వ్యాప్తకత్వంబునన్
సచ్చిదానందరూపుండవై, సర్వపూర్ణుండవై, సర్వవాఙ్మానసాగోచరాత్యంతసూ
క్ష్మాతిసూక్ష్ముండవై, నిర్వికల్పుండవై, స్వప్రకాశంబునన్ వెల్గు సర్వేశ్వరా! సర్వపూ
ర్వా! నమస్తంబునస్తంగతంబైననేకాకృతి [illegible]ల్ జోకగాపొందలోనేకముం జే
యులోకేశ్వరా! నీకొలంగా కెంతయుఁ [illegible] లోకంబులన్ బ్రహ్మవిష్ణ్వాదిరూపంబులం
దాల్చి బ్రహ్మాండకోటుల్ విరచింపి, రక్షింతు నీశా! సురేశా! భవద్దివ్యపూర్ణా
కంపాకటాక్షేక్షణంబుల్ గొనం గాంచి [illegible] సుమంగళాంగుండవై వెలుంగొందుటల్
రాజరాజాఢ్యుడై పొల్చుటల్, శ్రీకృష్ణుండార్తి జాండాపదల్ వాయుటల్, పేల్చు లే
తరక్ష్వేళదావాగ్ని దాహంబునన్ [illegible] టల్ గల్గెను, నీ మహత్త్వంబనంతం
బులోకత్రయాతీతమత్యద్భుతంబైన సర్వేశ్వరేశుండవై నెన్నఁగన్ సేయ శక్తి దేవుండు లేఁడం
దునిన్నెన్ని వర్ణింప బ్రహ్మాది దేవాదిదేవుల్ మహాభావులుం జాలరంచున్ శ్రుతుల్ మా
టికిం జాటు మా బోంట్లెటుల్ మేటులే పాటివారిట్లు ప్రత్యక్షమై యుండుటల్ మా సుభాగ్య
ంబు నీదాసదాసానుదాసుల్ మమున్ బ్రోచి రక్షింపు మో దేవతా చక్రవర్తీ! ము
నీంద్రాంతరంగ ప్రవర్తీ! నమస్తే నమస్తే నమః.

వ. అప్పుడింద్రుం డిట్లని ప్రార్థించె.

క. మనసిజహర లోకంబుల। కనయము సుప్లవంబు నగుచున్నది గా
వునఁ నీ కోపము శాంతిం। పనగున్ మాకై మునీంద్రవందితచరణా.

వ. నారదాదులిట్లనిరి.

క. భక్తులు తప్పులొనర్చిన। భక్తరతుండైనవాఁడు పాలింపఁడొకో
యుక్తాయుక్తవివేకా। భక్తింగనుమెల్లవారిఁ బ్రోచు మర్యాదయుక్.

వ. వద వద వదాన్యుమ విష్ణుండిట్లని విన్నవించె.

గీ. తెలియక జ్ఞానమున నేను దేవుఁడనని
బ్రహ్మలోకంబంతయుఁ దాడి ప్రబలిన మదమున
గల్లలాడితి నాతప్పు గాచి పుచ్చి
కరుణఁ బాలింపు శ్రీపతీ కాలమంత.

వ. అనుచు బ్రహ్మదేవుఁడిట్లని విన్నవించె.

క. కనుఁగొనక హరితోనేఁ। గనుగొంటి నని పలికితి ప్రతినగైకొని నిన్నుం
గనలేక కంటినంటుచు। వనటం జెందితినే నన్నుఁ బాలింపు శివా.

వ. కేతకీ కుసుమంబత్యంత సాధ్వసంబున నిట్లని ప్రార్థింపం దొడంగె.

మ. నెలనన్నీ శిరమందునుండి తొలఁగనీయంద్రోయఁగా నీవు నా
పలుకుల్ జానుగులందుఁ బెట్టకు అకే వర్తించుటన్ బ్రోచి మిం
దొలఁగన్ ద్రోసి సమాగతుండనునజుం దోడ్తోడ ప్రేమించుటన్
నిలువన్నేరక బద్ధమాయితి తండ్రీ నన్ను రక్షింపవే.

వ. కామధేనువిట్లు విన్నవింపందొడంగె.

మ. నిను నే సేవయొనర్చి వచ్చితిననీ నీరేజపత్రాక్షుమున్
గను దర్శింపఁగఁ గొంతవచ్చి కడమ న్నవేరఁబోలేకపో
యెను నీ వేయతఁ డాతఁడీవె నినునీవే చూడకున్నాఁడవో
యని నిన్నీతఁడు గాంచెనం [illegible] పాలింపవే.

ఉ. అంతట నుగ్రుఁ డుగ్రముర వంతిన సింపగలొఁ ద్రికాంతుఁడై
కాంతపితామహుండవి విఖ్యాతపతిం గిలహించి సత్యవా
గంతఁడైతిగాన వినుమా యిఁక నిన్ను జగత్త్రయంబునన్
సంతసమొప్ప నెవ్వరును పూజ్యముగొల్వక యుండ్రు గావుతన్.

క. అని నారాయణుఁగనిని। శును సేవాసైన సత్యమును విడిచితిగా
వున నీవు [illegible] ంబున। మనుజులకుఁ బుట్టుమింక మా ధరలోనన్.

క. కేతకిఁ గన్గొని యిట్లను। వాతోఁగ లహించివచ్చి వలినోదరు సం
ప్రీతికి నిజమరితివిగా। యేతత్పూర్వార్ద్ధి విడియేగుకనీకున్.

వ. పేర్కొనెను సుపరి [illegible]

గీ. హరికి నాకును భేద మింతైన లేద
టన్న భావంచె నీవు నన్నుఁ గాంచె
హరియటంచు శివుఁడుగాని యుందసత్య
మున్నదని కాదె తోకతో సన్నుతింపవే.

వ. అట్టి నిన్నెప్పుడు నుపేక్షింపఁదగ దెవరు గాకయని శపించెనప్పు డెల్లరు నొక్కరై యపరాధంబు సైచి రక్షింపుమని ప్రార్థించుటయు మహామహేశ్వరుండును డియుం గరుణాతరంగితాంతరంగుండై.

గీ. జనులు పూజింపమంచిన ఘనుఁడె బ్రహ్మ
పుత్రుఁడుఁబుట్టిన కృష్ణుండు పూజ్యతముఁడె
కూటసాక్ష్యము వల్కిన గోవు నరయ
కల్లలాడిన కేతకి ఘనతరంబె.

వ. మఱియు నికేతకీ కుసుమంబు నా కొక్క మహాశివరాత్రి దినంబున మాత్రమే మదీయారాధనంబున కత్యంతార్హత సంప్రాప్తమగుం గాక దానం జేసి సంతత పూజాఫలంబు జనులకుఁ బ్రాపించుత మా సౌరభేయి నాయం దత్యంతభక్తి తత్పర గావున దీని మోమునఁ బూమటకన్న వెనుకటి భాగమునందు గల పుణ్యఫలంబు విలుపాం దుగావుత మనివరంబులొసంగి వెండియు.

క. నేనెక్కువ నేనెక్కువ నేనెక్కువ యనుచు మీర లేవేళను దు
ర్మానసములఁ గలహించిరి గానం గాలేక పరిభవు కలజగము లరసె

వ. అని పరమేశ్వరుం డెల్లర సంభావించి తన మూర్తిను సంహరించి యంతర్ధానంబు నొందె. బ్రహ్మ విష్ణ్వాదులు నింద్రాది బృందారక బృందంబులును [illegible] దంబులను జపరమేశ్వర ప్రభావం బత్యధికంబని ప్రస్తుతింపుచు తమతమ నివాసంబులకు నిర్గమించిరని సూతమహర్షి శౌనకాది మహర్షులకుం జెప్పి హరోత్కృష్టంబు న వెండియు.

గీ. హరిహరాజుల తారతమ్యంబు దీని
లెట తెల్లము గాఁ బూర్ణుఁ దలిపెనొకొ
అజునికన్నను హరి మేటి యతనికన్న
హరుఁడు మేటి యటంచు మీ రెఱిఁగి మనుఁడి.

చ. సకల చరాచరంబులను జూపెఁ బెంపఁ సృజింపఁ గర్తయై
ప్రకటితసత్త్వమున [illegible]

శంకరుఁడై వేల్పుగాక మఱియున్నని చెప్పని వాని వేల్పులే
యిలఁ గనితరార్థము లివ్విధి మునీశ్వరులార భజింపుఁడాతనిన్.

క. అని శౌనకాది మునులకు । వినిపించెను సూతుఁ డిట్లు విరచితమగు నిం
పొనరఁగ భాగవద్విలాసం । బను నీ గ్రంథంబు పూర్వమందున భక్తిన్.

చ. వివిధ పురాణసారము నవీనకథాగ్రథితంబు నన్ సదా
శివమహిమాధికాస్పద మశేషవిశేషవిబోధకంబు నీ
ప్రవిమలగద్యపద్యరుచిరంబగు కబ్బము భక్తిఁ వ్రాసినన్
దవిలి ఘటించిన న్వినినవారికిలన్ బరమార్థసంపదల్.

ఆశ్వాసాంతము.

మ. ఘనుఁడగు శ్యామపంతుకుల కంధిశశాంకుఁడు వేంకటేశుఁడిం
పొనరఁగ సప్తసంతతులఁ బొందదలంచి కుతూహలంబునన్
ననుఁగడు గారవించి కృతి నల్వగ దీవనవేసి చెప్పు మం
చనినిటు చెప్పినాఁడను దయామతిఁ జేకొన వేరరాత్మజా.

చ. అనఘుఁడు లక్ష్మణాహ్వయ గుణార్ణవపూర్ణశశాంకుఁడై ధరన్
దనరెడు వేంకటేశ్వరుఁడు సన్ దనచెంతను నిల్పుకొంచు నిం
తను సురశైలమంతగ నొనర్పగజాలిన మేటిసఖ్యముం
గనఁగ మునీయ వీక్షణనిగట్టిగఁ జేకొనవయ్య శంకరా.

క. శ్రీకరుణామాత్యకులర । త్నాకరు శ్రీవేంకటేశనామాకరునిన్
జేకొని ప్రోవుము గౌరీ । రాకేందుముఖీశ లోకరచనాధీశా.

మాలిని. సురనుత చరిత్రా సూరికాంతారచైత్రా సరసగుణవిశేషా సర్వలోకైకపోషా
పరమమునివిలాసా పాలితాశ్రితదాసా స్థిరజగదనుషంగా దివ్యవిశ్వేశలింగా.

గద్యము॥ ఇది శ్రీమద్రఘునాథశోభాయ కవిమిత్ర, వేంకటయజ్వాగ్రపుత్ర, సమారాధిత
విబుధరాజ, శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ ప్రణీతంబయిన భగవద్విలాసంబను
మహాప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాసము.

సమాప్తము.